

19 వ వసంతంలోకి ...

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,26 డిశంబర్ 2025

8 పేజీలు


# సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడాల్లో గెలుపొందిన
# విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

- క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలి
- క్రీడల వల్ల శరీరక దృఢత్వం పాటు మానసిక స్థైర్యం పెంచుకోవడం సాధ్యం
- ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** యువతకు క్రీడా పట్ల గల ఆసక్తికి తగిన ప్రోత్సాహం అందించాలని క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞత యువతలో ఉండాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతోపాటు మానసికస్థైర్యం పెంపొందుతుందని రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి పేర్కొన్నారు. గురువారం శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025 ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సెలవు రోజైనప్పటికీ పెద్ద సంఖ్యలో యువత పాల్గొనడం క్రీడల పట్ల వారి ఆసక్తికి అద్దం పడుతోందని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలనే లక్ష్యంతో పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025 కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రత్యక్ష ప్రసారం ద్వారా పాల్గొని యువతకు సందేశాలు, సూచనలు అందించడంపై ఆ యోజన కమిటీ సమన్వయకర్త హసీనా షేక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నినేటి ఆధునిక కాలంలో యువత చెడు అలవాట్ల బారిన పడటం ఆందోళన కలిగించే అంశమని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి పేర్కొన్నారు. పిల్లలను చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు దారితీయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులపై ఉందని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతూ క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చు కోవాలని సూచించారు.నిఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను మంచి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గత పది రోజులుగా క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా క్రీడా శాఖ, పాఠశాల విద్యాశాఖల సహకారం అభినందనీ యమన్నారు. దేశ జనాభాలో 35 సంవత్సరాల లోపు యువత శాతం 65కి పైగా ఉండటం భారత దేశానికి గొప్ప బలమని

- తరువాయి 2లో..

# దాతృత్వానికి
# ప్రతీక క్రైస్తవ్యం

-ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీష దేవి



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మానవాళి రక్షణకొరకు క్రీస్తు భువిపై జన్మించిన శుభదినమే క్రిస్మస్ అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్ మిరియాలశిరీషదేవిఅన్నారు. రాజ వొమ్మంగి మండలం అనంతగిరి గ్రామంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె తొలుత కుటుంబ సభ్యులతో, కేండిల్ లైట్ సర్వీస్ చేసి, అనంతరం కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

- తరువాయి 2లో..

# రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగి
# దంపతులు మృతి

-ప్రైవేటు బస్సు ఢీకొని దుర్మరణం



**అడ్డతీగల,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ అడ్డతీగల మండలంలోని కొట్టంపాలెం గ్రామ సమీపంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగితోపాటు అతని భార్య కూడా మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కట్రం నవీన్ కుమార్ బుధవారం సాయంత్రం తన విధులు ముగించుకుని భార్య బేబీ కళ్యాణితో పాటు ద్విచక్రవాహనంపై అడ్డతీగల మండలం లోని వేటమామిడి గ్రామం వద్ద తన స్నేహితుడు జరుపుకుంటున్న

- తరువాయి 2లో..

# గొప్ప మానవతావాది,
# నిస్వార్ధ నాయకుడు మెట్ల

- మంత్రి వాసంశెట్టి సుభాష్
- మెట్ల వర్ధంతి సందర్భంగా అమలాపురంలో ఘన నివాళులు
- ఆయన ఆశయ సాధనే నిజమైన నివాళి అన్న మంత్రి



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, దివంగత మెట్ల సత్యనారాయణరావు గొప్ప మానవతా వాది అని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొనియాడారు. మెట్ల సత్యనారాయణరావువర్ధంతిని పురస్కరించుకుని గురువారం అమలాపురంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసిమంత్రిఘనంగానివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. మెట్ల సత్యనారాయణరావు జీవితంప్రజాసేవకు అంకితమైనదని స్మరించుకున్నారు. ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుండి మంత్రిగా ఎదిగిన ఆయన ప్రస్థానం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

**ముఖ్య అంశాలు:**పార్టీ పట్ల అంకితభావం: టీడీపీ అభివృద్ధికి, ప్రజాస్వామ్య బలోపేతానికి మెట్ల చేసిన కృషి మరువలేనిది.

**ప్రజా సమస్యలపై పోరాటం:** నిరంతరం ప్రజల పక్షాన నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి పోరాడిన గొప్ప నాయకుడు మెట్ల.

**వారసత్వం..**ఆయనలోని క్రమశిక్షణ, నిస్వార్ధ సేవా భావం నేటి తరం నాయకులకు ఆదర్శమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు,వాసంశెట్టిచినబాబు, అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, బీజేపీ నాయకులు యాళ్ళవెంకటరామ మోహన్ రావు, మోకా వెంకట సుబ్బారావు, అడపా శ్రీను, సుంకర సాయి, అరిగెల తేజ వెంకటేష్, బండి శ్రీనివాస్ మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా
# జల జీవన్ మిషన్

- కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్ న్యూస్ :** కోనసీమ జిల్లా వాసుల త్రాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత త్రాగునీటిని నీటి సరఫరా చేసే కార్యక్రమంలో భాగంగా కోనసీమ జిల్లాకు వాటర్ గ్రిడ్ పథకం ద్వారా రూ.1,650 కోట్లతో ప్రాజెక్టును కేంద్రం మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ జిల్లాకు బొబ్బర్లంక నుండి పైప్లైన్ల ద్వారా సురక్షిత త్రాగునీటిని చిట్ట చివరిస్థాయి వరకు సరఫరా చేసేందుకై పైప్‌లైన్ ఏర్పాటుకై సంబంధిత ఇంజనీర్లు అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకే తల మానికమైన ఈ ప్రతిష్టాత్మక మైన ప్రాజెక్టు

- తరువాయి 2లో..

# కృపా గాస్పెల్ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఎటపాక, మేజర్ న్యూస్ : ప్రేమ శాంతి, త్యాగం మానవత్వానికి చిరునామా క్రీస్తు తత్వం అని కృపా గాస్పెల్ చర్చి వ్యవస్థకులు పాస్టర్ ఉయిక పిటర్ సింగయ్య అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పట్టుచీర గ్రామంలో కృపా గాస్పెల్ మందిరంలో కృపా గాస్పెల్ చర్చి వ్యవస్థాపకులు పాస్టర్ ఉయిక పిటర్ సింగయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ఉదయం నుంచే ప్రార్థన ప్రాంగణంలో పాల్గొన్నారు. యేసు ప్రభువును కొలుస్తూ దైవ భక్తి గీతాలు, కీర్తనలు ఆలపించారు. అనంతరం కేక్ కట్ చేసి భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనాధ బాలబాలికలకు, వితంతువులకు, వృద్ధులకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కృపా గాస్పెల్ చర్చి వ్యవస్థాపకులు పాస్టర్ ఉయిక పిటర్ సింగయ్య మాట్లాడుతూ క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కృపా గాస్పెల్ చర్చి సంఘ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.టి ఉద్యోగ సంఘ నాయకులకు సేవా తపస్వి పురస్కారాలు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా నాయకులు సాలా భోగేశ్వరరావు, సాతుపాటి శ్యాంబాబుకు సేవా తపస్వి పురస్కారాలు లభించాయని సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు.ఇరువురు నాయకులు సుదీర్ఘకాలం నుంచి ఎస్టీలతో పాటు సమాజంలో ఉన్న విభిన్న వర్గాలకు చెందిన నిరుపేదలకు ఉచిత సేవలు అందిస్తున్నారన్నారు.

అభినయ నృత్య భారతి 30వ వార్షికోత్సవ సందర్భంగా ఆ సంస్థ వారికి సేవా తపస్వి పురస్కారాలను ప్రకటించిందని వెంకటేశ్వర్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతి శాఖ,రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి సహకారంతో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్స్, వై.ఎం. హెచ్.ఏ సంస్థ,దీపక్ నెక్స్ జన్ కంపెనీల ప్రధాన భాగస్వామ్యంతో నాట్యాచార్య డి.హేమ సుందర్ ఈ సేవా తపస్విఅవార్డులను ఈనెల 27న ఏలూరులో బహుకరిస్తున్నార న్నారు. పురస్కారానికి ఎంపికైన సీనియర్ నాయకులు సాలా భోగేశ్వరరావు పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగ ఆరంభం నుంచి 55 ఏళ్ల పాటు నిరవధికంగా సామాజిక సేవలో ఉన్నారని,ప్రస్తుతం ఎస్టీ ఉద్యోగుల సంఘానికి నేషనల్ జాయింట్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారన్నారు.

ఖజానా శాఖలో గెజిటెడ్ అధికారిగా సేవలందిస్తున్న సాతుపాటి శ్యాంబాబు గత 20 సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థిని - విద్యార్థులకు విద్యాపరమైన సేవలతో పాటు, బిడ్డల నిరాధరణకు గురైన వృద్ధులకు సేవలందిస్తున్నారు.

ఇరువురి పురస్కార మహోత్సవానికి ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు,సభ్యులతో పాటు సామాజిక శ్రేయోభిలాషు లు కూడా హాజరుకావాలని ఎస్టీ ఉద్యోగ సంఘం కోరింది.

# పులికాట్ సరస్సు వద్ద మత్స్యకారులతో సమావేశమైన కార్పొరేషన్ చైర్మన్ కొల్లు



**సూళ్లూరుపేట/నర్సాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు గురువారం సూళ్లూరుపేట నియోజకవర్గం తడ మండలం పులికాట్ సరస్సు, పరిధిలో ఉన్న మత్స్యకారులుతో సమావేశం అయి పులికాట్ నది తీరాన్ని పరిశీలించారు. రాష్ట్ర బెస్తా కార్పొరేషన్ చైర్మన్ బొమ్మనా శ్రీధర్ తో కలసి ఆ ప్రాంతంలోని మత్స్యకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సరస్సు మీద 15వేలు మంది మత్స్యకారులు ఆధారపడి జీవిస్తున్నారని, వారి జీవన శైలినీ తీర్చే విధంగా కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుంది అని చెప్పారు.బోటులు, ఇంజిన్లు, వలలు, నెట్ మేకింగ్ సెంటర్, కమ్యూనిటీ హాల్ కావాలని కోరారు.అలాగే విద్యాపరంగా గురుకుల పాఠశాల కట్టించాలని కోరారు.ఈ పులికాట్ సరస్సు మధ్య దీవిలో దాదాపు 2వేల మంది మత్స్యకారులు అక్కడే నివసిస్తూ అక్కడే ఉంటున్నారు. వీళ్ళకు ఏ విధమైన వైద్య సదుపాయం లేక ఇబ్బందిపడి ఈ పులికాట్ సరస్సు దాటుకునే వైద్యం నిమిత్తం కూడా రావాలి (బాలింతలు అయిన, పురుడు పోసుకున్న వారు అయిన) ఇక్కడికి వచ్చి వెళ్లాలి నిమిత్తంగా వాళ్ళందరూ ఆ సరస్సులో ఒక అంబులెన్స్ బోటు కావాలని వాళ్ళు అడిగారు. స్థానిక ఎమ్మెల్యేదృష్టికి సమస్యలను తీసుకెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పరిష్కారానికి కృషి చేస్తామని పెద్దిరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఎఫ్డిఓ మైహిజ, పరుమన్, జయపాల్, సుందర మూర్తి, దేశపన్, సాగర్ మిత్ర, తడ దేశప్ప రామాపురం దేశప్ప, పెరిమాల్ కొప్పన సురేష్, అలాగే ఫిషరీస్ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవ పూర్తి ప్రదాత సింగంశెట్టి సత్యరాజ్ జన్మదిన వేడుకలు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదన్న మహాకవి శ్రీశ్రీ మాటలు ప్రతివారు గుర్తు చేసుకోవాలని జంగారెడ్డిగూడెం ఎస్.ఆర్.టీవీ అధినేత సింగంశెట్టి సత్యరాజ్ మున్సిపల్ కార్మికులకు ఉద్దేశించి మాట్లాడుతూ వారిని అభినందించారు.గురువారం సత్యరాజ్ పుట్టినరోజును పురస్కరించుకొని మున్సిపాలిటీలో పనిచేస్తున్న 120 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైసీపీ నాయకుడు బత్తిన చిన్నా నూతన వస్త్రాలను బహూకరించారు. పురుషులకు షర్టు,ఫాంటు మహిళలకు చీర,జాకెట్ ను అందించారు. ఈ సందర్భంగా బత్తిన చిన్నా మాట్లాడుతూ సేవారంగం గురించి అవగాహన కలిగిన మిత్రుడు సత్యరాజ్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న వారిని గుర్తించి కొత్త బట్టలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.జడ్పీటిసి పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా కార్మికులను గుర్తించి వారికి కొత్త బట్టలు పంచి పెట్టటం ముదవహం అన్నారు.అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 80 మంది రోగులకు సత్యరాజ్ పండ్లు,రస్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మద్రి వెంకటేశ్వర రావు,సినీ డైరెక్టర్ బి. ప్రసాద్ రాజు,మానవత చైర్మన్ అల్లూరి రామకృష్ణ,జిల్లా కన్వీనర్ త్రిపుర రమేష్ సీనియర్,జర్నలిస్ట్ కె.ఎస్.శంకరరావు ప్రముఖ ఆడిటర్ దాకారపు కృష్ణ, సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్

మొదటిపేజి తరువాయి

నిర్వహణకు అధికారులు పూర్తి సమన్వయం వహించాలన్నారు.జిల్లాలో త్రాగునీటి పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడానికి కార్యాచరణ సిద్ధమైందన్నారు. జల వనరులు శాఖ వారు కాలువలు వెంబడి పైప్‌లైన్ ఏర్పాట్లులో నష్టాలను గణించాలన్నారు. ఏపీఈపీ డీసీఎల్‌వారు పైప్‌లైన్ ఏర్పాటుకు సంబంధించి విద్యుత్ స్తంభాలను మార్పు చేయాలన్నారు. సాధ్యమైనం త వరకు కాలువలు రోడ్లు వెంబడి ఉన్న ప్రభుత్వ స్థలాలలో పైప్ లైన్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కాలువలు, రోడ్లు మరమ్మత్తు పనులలో జియో టెక్స్‌టైల్ ఉపయోగించి రోడ్లు కాలువ ఏటిగట్ల మన్నికను సాధారణం కన్నా 5 సంవత్సరాలు పాటు పెంచాలన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసిన నీటిని స్థిరంగా అందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలకు, సముదాయాలకి మేజర్, సబ్ పైప్ లైన్ ద్వారా సరఫరా చేస్తారన్నారు. ముఖ్యంగా గ్రామీణ త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి శ్రీకర్, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ఏవీఎస్ రాజన్, జల వనరుల శాఖ ఎస్ఈ పి.గోపీనాథ్, డ్రైనేజీ విభాగం ఈజీ ఎం.వి.వి.కిషోర్, పంచా యతీరాజ్ ఎస్ఈ పులి రామకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్‌సి బి.రాము, ఆర్డ బ్ల్యూఎస్ డీఈ పద్మనాభం, మెగా ఇంజనీరింగ్ ప్రతినిధి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

మొదటిపేజి తరువాయి

ఆ యువశక్తిని సరైన మార్గంలో నడిపిస్తే దేశం మరింత ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని ఎంపీ తెలిపారు. ప్రపంచంలో నాల్గవ ఆర్థిక శక్తిగా ఎదిగిన భారతదేశం భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నినినిసభకు అధ్యక్షత వహించిన ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ మాట్లాడుతూ, క్రీడలు ఆడటం వల్ల యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత పెరుగుతుందని, ఏ పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం అలవడుతుందని తెలిపారు.నినినిరుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, సంసద్ ఖేల్ మహోత్సవ్‌ను తొలిసారిగా రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గంలో నిర్వహించినందుకు ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి కి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈ క్రీడలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని కోరారు.నినినికొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, యువతలో క్రీడల పట్ల ఆసక్తిని గుర్తించి ఈ తరహా పోటీలను నిర్వహించడం అభినందనీ యమన్నారు.నిఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.నినినిఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జిల్లా క్రీడల అధికారి శేషగిరిరావు, క్రీడల నిర్వహణ ప్రతినిధి హసీనా షేక్, కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, డీఈఓ కే. వాసుదేవరావు, సూరపు నేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వానికి ప్రతీక క్రైస్తవ్యం

మొదటిపేజి తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రేమ, శాంతి,సమాధానం, సేవాతత్పరత క్రీస్తు జీవితంలో మనం ఆచరణాత్మకమైన విధానాలు కనిపిస్తాయన్నారు. తోటి వారికి సహాయ పడటం మొదలు ముక్తి మార్గం అంటే ఆయన చూపిన బాట ఆదర్శ ప్రాయంగాఉం టుందన్నారు.అలాంటి క్రీస్తు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పెద్ద ఎత్తున వస్త్రదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక దైవజనులు రూతు, ఎమ్. రూన్సీ, మాజీ సర్పంచ్ మరం డియసమ్మ, ఏఎంసి డైరెక్టర్ శివ, గ్రామ పెద్దలు దూలి పురుషోత్తం, కె. ఆనందరావు, అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగి దంపతులు మృతి

మొదటిపేజి తరువాయి

క్రిస్మస్ సంబరాలకు హాజరై రాత్రి 11 గంటలకు దాటాక తిరిగి చెరుకుంపాలెం వెళుతుండగా కొట్టంపాలెం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న అవంతి సీడ్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు అతివేగంగా వచ్చి వీరి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో నవీన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాల పాలైన అతని భార్య బేబీ కళ్యాణి అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ప్రైవేట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంతో బస్సు నడపడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని ప్రత్యక్ష సాక్షుల కథనం. మృతుడు నవీన్ కుమార్ స్వగ్రామం వై.రామవరం మండలం ఎర్రం రెడ్డిపాలెం కాగా అతని భార్య కళ్యాణి అదే మండలానికి చెందిన చింత కర్ర పాలెం గ్రామం ఈ దుర్ఘటనతో రెండు గ్రామాల్లోనూ విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనపై అడ్డతీగల ఎస్సై వినోద్ ఆధ్వర్యంలోని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సెక్రెటరీ గురువారం స్వప్న కుమారి ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ బొజ్జి రెడ్డి హుటాహుటిన మృతులు నవీన్ కుమార్ స్వగ్రామం ఎర్రం రెడ్డి పాలెం చేరుకొని మృతుల కుటుంబాలను ఓదార్చడమే కాకుండా తక్షణసాయంగా మట్టి ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయలను అందజేశారు. అంతేకాకుండా ప్రభుత్వ నుంచి రావాల్సిన సహాయ సహకారాలను వెంటనే అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# చేనేత సహకార సంఘాల బకాయిలు విడుదల చేయాలి

**– చేనేత సహకార సంఘాల జేఏసీ డిమాండ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** చేనేత సహకార సంఘాల బకాయిలను విడుదల చేయాలని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు పప్పు దుర్గా రమేష్ డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో... స్థానిక సూర్య రాయా గ్రంధాలయం నందు మీడియా నిర్వహించారు. ఆప్కో ద్వారా గత 6 సంవత్సరాల నుంచి కొన్ని చేనేత సహకార సంఘాలకు, 12 సంవత్సరాల నుంచి కొన్ని చేనేత సహకార సంఘాలకు రావలసిన సుమారు రూ. 170 కోట్ల రూపాయిల బకాయిలను వెంటనే చెల్లించాలని, చేనేత సహకార సంఘాల నుంచి వస్త్రాల కొనుగోలును కొనసాగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన త్రిఫ్ట ఫండ్, యార్న్ సబ్సిడీ, 30%రిబేటు బకాయిలు కూడా ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, పావళా వడ్డీ రుణ పథకం వెంటనే ప్రారంభించాలని, చేనేతలకు ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 25000/- రూపాయల నేతన్న భరోసా పథకం వెంటనే అమలు చేయాలని, న్యాయపరమైన అడ్డంకులు తొలగించి చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బోగస్ చేనేత సొసైటీల పై ప్రభుత్వం దృష్టి సారించి విచారణ జరిపించి వీటిపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి చివరి హెచ్చరికగా సంక్రాంతి లోపు చేనేత సహకార సంఘాలకు రావాల్సిన బకాయిలను వందశాతం ఆప్కో చెల్లించని యెడల చేనేత సహకార సంఘాలు మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 18 చేనేత కుల సంఘాలతో కలిపి రిలే నిరహరదీక్షలతో ప్రారంభించి ఆమరణ నిరాహార దీక్షకు కార్యాచరణ రూపొందించడం జరిగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చేనేతలకు ప్రభుత్వానికి మధ్య అడ్డంకిగా మారిన హ్యాండ్లూమ్ కమిషనర్ మరియు ఆప్కో ఎండి రేఖా రాణి ని ఈ శాఖ నుంచి వేరే శాఖకు బదిలీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ చేనేత నాయకుడు కోమాకుల సత్యనారాయణ, సీనియర్ చేనేత సహకార సంఘాల నాయకుడు పడాల అప్పారావు, ఇసుకపల్లి సత్యనారాయణ, జక్కిలింకి రమేష్, కాకి సత్తి రాజు, జోగా శ్రీనివాస్, తెడ్లపు శ్రీనివాస్, శీరం నాని, బడిగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# జూదక్రీడలపై నిఘా

**– జగ్గంపేట సర్కిల్ పరిధిలో పోలీసుల విస్తృత తనిఖీలు**




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జగ్గంపేట సర్కిల్ పరిధిలోని పలు గ్రామాల్లో పోలీసులు గురువారం నాడు విస్తృత తనిఖీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే జూద క్రీడలు, కోడి పందాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీలు జరిగిన ప్రాంతాలు : జగ్గంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ YRK ఆధ్వర్యంలో పోలీసు బృందాలు ఈ క్రింది గ్రామాల్లోని పొలాల్లో మరియు బహిరంగ ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టారు : జగ్గంపేట మండలం: మల్లిసాల, రాజపూడి, కాట్రావులపల్లి గండ్రేపల్లి మండలం: మురారి, యల్లమిల్లి, పి. నాయకంపల్లి. కిర్లంపూడి మండలం: ఎస్. తిమ్మాపురం, గెడ్డనపల్లి. ఈ సందర్భంగా జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె మాట్లాడుతూ ఎవరైనా చట్టవిరుద్ధంగా జూద క్రీడలు నిర్వహించినా లేదా ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇతనికేల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం పట్టణంలోని స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఈగల కొండబాబు, అధ్యక్షుడిగా గింజాల రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా మతం లోవరాజు (కౌన్సిలర్), ప్రధాన కార్యదర్శిగా కుండల నాగ సురేష్ కుమార్, కోశాధికారిగా కొల్లుబోయిన దుర్గా ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా కొల్లు అప్పలరాజు, గింజాల నాని, మొల్లి శివ శంకర్ ప్రసాద్‌ల, గౌరవ సలహాదారుడిగా ఈగల త్రిమూర్తులు, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా మతం సతీష్, కొయ్యన ఫణీంద్రలను ఎన్నుకున్నారు. అలాగే పలువురు కమిటీ సభ్యులు సంఘ బాధ్యతలు స్వీకరించారు. ఈ సమావేశంలో సంఘ లక్ష్యాలు, రాబోయే కార్యాచరణపై చర్చించామని, రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు, పేదల సంక్షేమం, విద్యా సహాయం, సామాజిక ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన కూటమి సభ్యులు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** క్రిస్మస్ సందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు ( నానాజీ) అధ్వర్యంలో తూరంగిలో ఉన్న 18 చర్చిల్లోని దైవజనులకు 4000 కేక్స్, 32 పాస్టర్స్ కు గిఫ్టులు కూటమి సభ్యులు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు పితాని తేజ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి నియోజకవర్గంలో ఉన్న అన్ని చర్చిలకు ప్రతి సంవత్సరం కేక్స్ గిఫ్ట్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పదవి లేనప్పుడు ప్రజల కోసమే పాటు పడ్డ నాయకుడు నానాజీ అని, మీ ప్రార్ధనలతో మా నాయకుడు గెలుపుకు దీవెనలు అందించిన మీ అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజా క్షేమం కోసం పాటుపడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వీరికి క్రీస్తు ఆశీస్సులు ఉంటాయని ప్రార్ధన చేశారు. మాజీ ఎంపీటీసీ పితాని రాము మాట్లాడుతూ క్రిస్టమస్ ప్రతీ కుటుంబంలోనూ వెలుగులు నింపాలని నిండు మనస్సుతో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు పితాని తేజ, వల్లూరి రాజా స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, గరగా రామలక్ష్మణ్, స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ జనసేన, జన సైనికులు ఆకుల మణి, చీపురుపల్లి చంటి, బుల్లబాయిరెడ్డి నగర్ నాయకులు రవితేజ, శ్రీనివాస్, టీడీపీ నాయకులు బొబ్బిలి గోవిందు, సుందరపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో ధనుర్మాస ప్రసాద వితరణ




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక దేవాలయం వీధిలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో ధనుర్మాస మహోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతోంది. ఈ నెల 17-12-2025 నుండి ప్రారంభమైన ఈ వితరణ కార్యక్రమం జనవరి 14, 2026 వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ముఖ్య అంశాలు:

సమయం: ప్రతిరోజూ ఉదయం 7:30 గంటల నుండి 9:00 గంటల వరకు.

పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో 30వ వార్డు సీనియర్ నాయకులు గ్రంధి బాబ్జి, దేంగేటి సతీష్, చైర్మన్ గుడిబన్న శేఖర్, వార్డ్ ఇన్చార్జ్ అద్దేపల్లి గంగరాజు, ధర్మకర్త వచ్చా మురళి, మరియు కె. తాతారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమ విశేషాలు: ఆలయ కమిటీ సభ్యులు మరియు సేవకులు సమన్వయంతో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని, పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ధనుర్మాస కాలంలో స్వామివారి సేవలో పాల్గొనడం, భక్తులకు ప్రసాద వినియోగం చేయడం ఎంతో పుణ్యఫలమని పేర్కొన్నారు. భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని శ్రీ వేణుగోపాల స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు







**– ఘనంగా నివాళులర్పించిన కాకినాడ శరవణ్ అలయన్స్ క్లబ్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత రత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి, సుపరిపాలన దినోత్సవం పురస్కరించుకుని, కాకినాడ శరవణ్ అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక '3 లైట్ల జంక్షన్' వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. క్లబ్ వ్యవస్థాపకులు అలై. దిలీప్ కుమార్ సధనాని నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

**ప్రముఖుల ప్రసంగాలు:**క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నారావు వాజ్‌పేయి విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ధీశాలి అటల్ జీ అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు నేటికీ దేశాభివృద్ధికి బాటలు వేస్తున్నాయని, సుపరిపాలనకు ఆయన నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు.

– మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై. కొవ్వూరి మునిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన అజాతశత్రువు వాజ్‌పేయి అని అన్నారు. ఆయన చూపిన సేవా మార్గంలో అలయన్స్ క్లబ్ ముందుకు సాగడం అభినందనీయమని ప్రశంసించారు.

– క్లబ్ వ్యవస్థాపకుడు అలై. దిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ అటల్ జీ ఆశయాలను నేటి యువతకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఆయన స్ఫూర్తితో క్లబ్ ద్వారా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అలై. మురళీధర్ యాదవిల్లి, సెక్రటరీ అలై. ధూళిపూడి రామకృష్ణ, ట్రెజరర్ అలై. దామిశెట్టి శ్రీనివాసరావు, అలై. డి.ఎల్. శాస్త్రి తదితరులు వాజ్‌పేయి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రతిపాదించిన సేవ మరియు ఐక్యత విలువలను నిరంతరం కొనసాగిస్తామని క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో నిబంధనలు పాటించకుండా తిరిగే వాహనదారులకు జరిమానా విధించడం జరుగుతుందని రంపచోడవరం ఎస్ఐ వెంకట్రావు పేర్కొన్నారు. రంపచోడవరం ఎస్ఐ వెంకట్రావు ఏఎస్ఐ భూషణం ఆధ్వర్యంలో పోలీసులు రంపచోడవరం మండలం ఐ.పోలవరం సెంటర్లో గురువారం విస్తృతంగా వాహనాలు తనిఖీ చేసారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి ఫైన్స్ విధించడం జరిగింది. ఈసందర్భంగా హెల్మెట్ ఉపయోగం గురించి ద్విచక్ర వాహనదారులకు పోలీసులు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే బైక్‌లపై వెళ్లేవారు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాల్సిందిగా సూచనలు చేసారు.

**27 నుండి కుట్టు మిషన్ శిక్షణ**

ఈ నెల 27వ తేదీ నుండి మారేడుమిల్లి వృత్తి శిక్షణ కేంద్రంలో 15 రోజులు పాటు కుట్టు మెషీన్ కు సంబంధించి ట్రైనింగ్ ఇస్తారని ఎస్సై వెంకట్రావు తెలిపారు. ట్రైనింగ్ అంతరం కుట్టు మెషీన్‌లను ట్రైనింగ్ పొందిన ప్రతి ఒక్కరికీ ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. అలాగే ఆసక్తి గలవారు రంపచోడవరం పోలీసు స్టేషనులో పేర్లు నమోదు చేసుకోవాలని, కేవలం మహిళలు మాత్రమే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# కాకినాడలో ఘనంగా 'సన్సాద్ ఖేల్ మహోత్సవ్' ముగింపు వేడుకలు

**– విజేతలకు మెడల్స్ అందజేసిన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**

**– అటల్ జీ ఆశయాలతో క్రీడాకారులు దేశానికి గర్వకారణంగా నిలవాలి : ఎంపీ పిలుపు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకుని కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో నిర్వహించిన 'సన్సాద్ ఖేల్ మహోత్సవ్' ముగింపు వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (టీ టైమ్ ఉదయ్) ముఖ్య అతిథిగా హాజరై, వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు మెడల్స్ అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి స్మృతిలో నిర్వహించిన ఈ క్రీడా సంబరాలు యువతలో క్రీడాస్ఫూర్తిని నింపడమే కాకుండా, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది వేస్తాయని అన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ పెరుగుతుందని, క్రమశిక్షణ కలిగిన యువతతోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. కష్టపడి శిక్షణ పొందిన ప్రతి క్రీడాకారుడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

"అటల్ జీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలి. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి, వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి." – తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎంపీ.ఈ ముగింపు వేడుకల్లో జిల్లా క్రీడా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కోచ్‌లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు మరియు యువత పాల్గొన్నారు. మైదానం అంతా క్రీడాకారుల ఉత్సాహంతో, సందడితో కోలాహలంగా మారింది.

# వాజ్‌పేయ్‌కి ఘన నివాళి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** భారత ప్రజాస్వామ్య రూపురేఖలను తన మాటలతో, అత్యున్నత నడవడికతో తీర్చిదిద్దిన మహోన్నత రాజనీతిజ్ఞుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ శ్రేణులు కొనియాడారు. గురువారం భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, భారతరత్న, మాజీ ప్రధాని వాజ్ పేయ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెం మండలంలోని రావులపాలెంలో ఈతకోటలో ఆయా బూత్ కేంద్రాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయన చిత్రపటాలకు పూలమాలలు, పుష్పాలతో ఘన నివాళులు అర్పించారు. రావులపాలెంలో బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు నందం శ్రీలక్ష్మి నివాసం వద్ద వాజ్‌పేయ్ చిత్రపటానికి బీజేపీ నాయకులు గండ్రోతు వీరగోవిందరావు, కొండేటి ఈశ్వర్ గౌడ్, వీర్నాల రమణ బాబు పూలమాల వేసి పుష్పాలతో నివాళులు అర్పించారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సిటీ ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభువైన ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జగన్నాధపురంలోని చర్చి స్క్వేర్ సెంటర్ వద్ద గల సెంటినరీ ఆంధ్ర బాప్టిస్ట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు సిహెచ్. యేసుదాసు ఎమ్మెల్యే కొండబాబుకు ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ, ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, కరుణ, సహనాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజహితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ప్రార్థిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండబాబు చేతుల మీదుగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వి.సుధారాణి, కోశాధికారి డి.వి.రమణ, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, సలహాదారులు ఎ.శామ్యూల్, కె.సుభద్రతో పాటు పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లాక్‌లో కన్నుల విందుగా క్రిస్మస్ వేడుకలు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** స్థానిక లిటిల్ ఫ్లాక్ లూథరన్ దేవాలయంలో కన్నులవిందుగా క్రిస్టమస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చర్చ్ చైర్మన్ రెవ. డామియన్ ఇశ్రాయేలు సమీరా ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా రెవ.పందు దేవిడ్ రాజు, పాస్టర్ స్పర్జన్ రాజు హాజరైయ్యారు. ఈ సందర్భంగా రెవ. పందు దేవిడ్ రాజు మాట్లాడుతూ సమస్త మానవాళికి శాంతి, ప్రేమ సమాధానం కలిగి ఈ సమాజంలో ఎలా నడుచుకోవాలో క్రీస్తు బోధలు తెలుపుతున్నాయని కొనియాడారు. అహింస మార్గంలో శాంతి యుతంగా పోరుగువారిని ప్రేమిస్తూ సమాధానం కలిగి ఉండడమే నిజమైన క్రిస్మస్ అని తెలియజేసారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి, ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం సుండేస్కూల్ చిన్నారులు నాటికలు, నృత్యాలతో అలరించారు. ఈ క్రిస్మస్ వేడుకలలో అధిక సంఖ్యలో భక్తజనం హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలి
# సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మాం పిలుపు

**- జనవరి 4న విజయవాడలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ**
**- ముఖ్య అతిథిగా విచ్చేయనున్న ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్**
**- కాకినాడలో ఘనంగా రాష్ట్ర మహాసభల బ్రోచర్ ఆవిష్కరణ**


కాకినాడ బ్రౌచర్‌ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు వీరబ్రహ్మాం, ఇతర నాయకులు

**కాకినాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న బీసీ ఓబీసీ ఉద్యోగులందరూ తమ హక్కుల సాధన కోసం సంఘటితం కావాలని బీసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మాం పిలుపునిచ్చారు. గురువారం కాకినాడలోని జయ రెసిడెన్సీలో జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మాం మాట్లాడుతూ 2026 జనవరి 4వ తేదీ ఆదివారం నాడు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బీసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖామాత్యులు నారా లోకేష్ ముఖ్య అతిథిగా, ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విశిష్ట అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు.

**ప్రముఖుల సమక్షంలో మహాసభ:**

ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు కింజరపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, సత్య కుమార్ యాదవ్, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. అనంతరం, జిల్లా కార్యవర్గ సమక్షంలో రాష్ట్ర మహాసభల బ్రోచర్‌ను వీరబ్రహ్మాం ఆవిష్కరించారు.

మరో అతిథి, డ్వామా ఏపీడీ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యత ఒక్కటే మార్గమని హితవు పలికారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ ఉద్యోగులందరూ జనవరి 4న విజయవాడలో జరిగే కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రామకృష్ణ, రాష్ట్ర సభ్యులు అద్దంకి వెంకన్న బాబు, రామ రాఘవ, ముల్లు సత్యనారాయణ, గౌరవ సలహాదారులు దొమ్మేటి సుధాకర్, ప్రొఫెసర్ ఇళ్ళ దోసగిరిరావు, నగర అధ్యక్షులు కదలి నాగరాజు, ములంపాక శ్రీనివాసరావు, డాక్టర్ ఏడుకొండలు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్కీ సిగ్నేచర్ మాల్ ప్రారంభించిన సినీనటి మీనాక్షి చౌదరి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలో లక్కీ సిగ్నేచర్ పేరిట మరో వస్త్ర దుకాణ సముదాయాన్ని 'సంక్రాంతి వస్తున్నాం' సినిమాలో విక్టరీ వెంకటేష్ సరసన నటించిన నటి మీనాక్షి చౌదరి ప్రారంభించారు. కేవలం మహిళలు ధరించే వస్త్రాలు మాత్రమే ఈ షోరూంలో లభిస్తాయి. మహిళల కోసం చీరలు, గాగ్రాలు, లెహంగాలు, ఎన్నో రకాలను అందుబాటు ధరలో అందిస్తోందన్నారని అన్నారు. కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మూత లక్ష్మీ గోపాలకృష్ణ, ఈశ్వరమ్మ, సమీర, సునీత, కాకరపర్తి ఆదిలక్ష్మి, పెంటపాటి తాయారు, రత్తయ్య, శ్రీను, స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# శిల్పకళా తపస్వి "బొమ్మల సాయిబాబా" ఆకస్మిక మృతి

**- కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు**
**- సంతాపం తెలియజేసిన మంత్రి దుర్గేష్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** కొత్తపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన ప్రముఖ శిల్పి తెదేపా నాయకుడు బండారు సాయిబాబా డిసెంబర్ 25వ తేదీ తెల్లవారుజామున మరణించారు. సాయిబాబా మృతి వార్త తెలుసుకున్న జిల్లా నలుమూలల నుండి ఆయన అభిమానులు భారీగా కొత్తపల్లి గ్రామానికి తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే నిడదవోలు తెదేపా ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఈ వార్త తెలిసిన వెంటనే కొత్తపల్లి అగ్రహారం గ్రామానికి వచ్చి బండారు సాయి భార్య కొత్తపల్లి గ్రామ సర్పంచ్ బండారు వెంకటరమణను సాయి కుమారుడు బాబిని ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి నిడదవోలు శాసనసభ్యులు దుర్గేష్‌కు ఈ వార్త తెలిసిన వెంటనే సాయి కుమారుడు బాబీకి గ్రామ తెదేపా నాయకుడు మారిశెట్టి పోతురాజుకు ఫోన్ చేసి సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు పరిచయం అక్కర్లేని పేరు బండారు సాయిబాబా అన్నారు. సాధారణంగా ఎవరికైనా పేరుతో గుర్తింపు వస్తుంది, కానీ సాయిబాబుకి ఆయన చెక్కిన "బొమ్మల" ద్వారా 'బొమ్మల సాయిబాబా' గా ఒక విశిష్టమైన గుర్తింపు లభించింది అన్నారు. పెరవలి జంక్షన్ ఆంజనేయుడు – ఒక అద్భుత సృష్టినిపెరవలి మండలం జంక్షన్ గుండా ప్రయాణించే ప్రతి ఒక్కరి కళ్లు అక్కడ కొలువై ఉన్న భారీ ఆంజనేయ స్వామి విగ్రహంపై పడకుండా ఉండవు. బస్సులో ఉన్నా, బైక్ మీద వెళ్తున్నా ఆ విగ్రహం ఇచ్చే ఆధ్యాత్మిక అనుభూతి ప్రత్యేకం అన్నారు. అప్పట్లో కొత్తపల్లి గ్రామానికి చెందిన బండారు సాయిబాబా ఎంతో ఉదారతతో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ఉచితంగా ఆ విగ్రహాన్ని తయారు చేసి ఇచ్చారు అని గ్రామస్తులు చెప్పగా తెలిసింది అన్నారు. ఇది ఆయన భక్తికి, కళా హృదయానికి నిదర్శనం. కళా ప్రస్థానం మరియు సేవా నిరతిని సాయిబాబా కేవలం ఆంజనేయ స్వామి విగ్రహమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ఆలయాల్లో దేవతా మూర్తుల విగ్రహాలను రూపొందించారు చాగల్లు ఆంజనేయస్వామి విగ్రహం బొబ్బర్లంక ఆంజనేయ స్వామి విగ్రహం బుర్రిలంక, రేలంగి; పేరుపాలెం; పూళ్ళ, బల్లిపాడు; తెనాలి, గ్రామాలలో ఆంజనేయస్వామి వినాయకుడు భారీ విగ్రహాలు రూపకల్పం చేశారు అన్నారు. ప్రజా నాయకుల విగ్రహాలను అత్యంత సహజంగా చెక్కి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు అన్నారు. రాజకీయాల్లోనూ చురుగ్గా ఉంటూ కొత్తపల్లి గ్రామానికి ప్రెసిడెంట్ గా తన భార్యను గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడ్డారు అన్నారు. నిఆయన కేవలం ఒక శిల్పి మాత్రమే కాదు, మంచితనానికి మారుపేరుగా ఉండేవారని స్థానికులు కొనియాడుతు ంటారు అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ, తన కళ ద్వారా పెరవలి మండలం లైన్స్ క్లబ్‌లో సభ్యుడుగాను చేరి సమాజానికి ఎంతో మేలు చేశారుఅన్నారు. అటువంటి మహనీయుడు ఈరోజు మన మధ్య లేకపోవడం అత్యంత దురదృష్టకరం అన్నారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూని "కళాకారుడికి మరణం ఉండదు, ఆయన సృష్టించిన కళాఖండాల రూపంలో ఆయన ఎప్పటికీ జీవించేఉంటారు" అన్నారు. బండారుసాయి(సాయిబాబు) పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ వార్త తెలిసిన వెంటనే పెరవలి మండల తెదేపా పార్టీ సీనియర్ నాయకుడు మారిశెట్టి పోతురాజు హుటాహుటిన బండారు సాయిబాబు ఇంటికి వచ్చి తదుపరి కార్యక్రమాల అమలును పర్యవేక్షించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు
# ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఈ నెల 30వ తేదీ మంగళ వారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం 3.30 నుండి 4 గంటల వరకు మేలుకొలుపు, 4 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉత్తర ద్వార దర్శనం, సాయంత్రం 6గంటలకు గ్రామ సేవ, శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానం వరకు ఎదురుకోలు సన్నాహ ఉత్సవం నిర్వహించబడునని దేవస్థాన ఛైర్మన్ జల్లూరి వీర్రాజు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె.జగదీశ్వరరావులు తెలిపారు. దీనిలో భాగంగా రాత్రి 7 గంటల నుండి తాళాబత్తుల సావిత్రిచే కర్ణాటక సంగీత కార్యక్రమం నిర్వహించ బడునని, స్పెసిఫిక్ ఎండోమెంట్స్ వంశస్థులు ఆర్థిక సహకారంతో 100 కెజిల పులిహోర ప్రసాద వితరణ చేయబడునని, భక్తులకు ఉచిత దర్శం మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయకు వారు తెలిపారు. కావున భక్తులు, ప్రజలు శ్రీ స్వామివారిని దర్శించి తరించవలసినదిగా వారు కోరారు.

# ఆనందోత్సవాలతో క్రిస్మస్ వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మన జీవితాలు ఆనందమయం కావాలంటే సృష్టికర్త అయిన యేసుక్రీస్తు మన జీవితానికి ఒక చుక్కానీ గా ఏర్పాటు చేసుకోవాలని ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి కాపరి రెవ. బి వి రాజు అన్నారు. యేసుక్రీస్తు జన్మదిన వేడుకలైన క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ ప్రజలు గురువారు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. పట్టణ పరిధిలో పరిధిలో 100 పైబడి క్రైస్తవ దేవాలయాలుండగా అన్ని దేవాలయాల్లో ఈ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దైవజనులు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ మానవుల పాపాలను పరిహరించడానికి దీనునిగా యేసుక్రీస్తు ఈ లోకంలో జన్మించినట్టు చెప్పారు. దీనులకు న్యాయం తీర్చుటకు, మనకు ఘనతను ఇచ్చేందుకు, మనిషికి స్వతంత్రత ఇచ్చేందుకు, పరలోకానికి మనలను చేర్చేందుకు యేసుక్రీస్తు భూ లోకానికి వచ్చినట్టు చెప్పారు. కాగా ప్రధానంగా సామర్లకోట పట్టణం లోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి, ఆగస్తానా లూథరన్ చర్చి, ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ చర్చి, ట్రూ గాస్పెల్ బాప్టిస్ట్ చర్చి, షాలేం బాప్టిస్ట్ చర్చి, బెరకా బాప్టిస్ట్ చర్చి, బైబిల్ మిషన్ చర్చిలు, లూథరన్ చర్చిలతో పాటు రెండు పట్టణాల్లోని అన్ని దేవాలయాల్లో లోక రక్షకుడు అయిన యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## రాజమహేంద్రవరం పార్లమెంటరీ టిడిపి కార్యదర్శిగా దాసం బాపన్న నాయుడు



**పెరవలి, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం పార్లమెం టరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా నిడదవోలు నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఆశీస్సులతో పెరవలి మండలం కానూరు అగ్రహారం గ్రామానికి చెందిన దాసం బాపన్న నాయుడు నియమితులయ్యారు. రాజమహేంద్రవరం పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా నియమితులైన దాసం బాపన్ననాయుడుకి కానూరు అగ్రహారం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు హనుమంతు సుబ్రహ్మణ్యం తదితరులతో సహా పెరవలి మండలంకు చెందిన తెదేపా కార్యకర్తలు, నాయకులు అభినందనలు తెలియజేశారు.

# నిరుద్యోగుల సారథి.. శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ పోటీ పరీక్షల్లో అగ్రగామిగా నిలవాలి





**– నూతన ఫిజికల్ గ్రౌండ్‌ను ప్రారంభించిన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**
**– పాల్గొన్న ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్యే పంతం నానాజీ**

**కాకినాడ, సూర్య ప్రతినిధి :** పోటీ పరీక్షల శిక్షణలో కాకినాడకు చెందిన శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ తిరుగులేని శక్తిగా ఎదగాలని, జాతీయ స్థాయిలో తన ఖ్యాతిని చాటాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. గురువారం శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజికల్ ట్రైనింగ్ గ్రౌండ్‌ను ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)లతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు.

**శిక్షణలో ప్రత్యేక ముద్ర..** ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల మాట్లాడుతూ.. ఈ ఏడాది వివిధ పోటీ పరీక్షల్లో శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. కేవలం తరగతి గది బోధనకే పరిమితం కాకుండా, అభ్యర్థుల శారీరక దారుఢ్యం కోసం ప్రత్యేకంగా ఫిజికల్ గ్రౌండ్‌ను ఏర్పాటు చేయడం సంస్థకు ఉన్న అంకితభావాన్ని చాటుతోందని కొనియాడారు. భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.

**యువతకు మార్గదర్శి..** ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్యే పంతం నానాజీలు మాట్లాడుతూ.. ఉత్తమ శిక్షణ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ రాష్ట్ర జిల్లాలలోనే ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని పేర్కొన్నారు. అనంతరం సంస్థలోని వివిధ శిక్షణ విభాగాలను నేతలు పరిశీలించి, అక్కడ అందుతున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

**పోలీస్ ఉన్నతాధికారుల ప్రశంసలు..** కాకినాడ జిల్లా అదనపు ఎస్పీ ఎ.శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న డైరెక్టర్ శ్యామ్ మరియు వారి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధనే లక్ష్యంగా సాగుతున్న వారి కృషిని కొనియాడారు.

**ఘనంగా క్రిస్మస్ వేడుకలు..** కార్యక్రమంలో భాగంగా అతిథులు అందరూ కలిసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్యామ్, అధ్యాపక బృందం, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

**శిక్షణ మాకు ఎంతో భరోసా..** శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ అందిస్తున్న నాణ్యమైన శిక్షణ తమకు ఎంతో భరోసానిస్తోందని విద్యార్థులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

## శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి ‘బిగ్ బాస్’ విజేత కావడం గర్వకారణం

**– డైరెక్టర్ శ్యామ్**




**కాకినాడ, సూర్య ప్రధాన ప్రతినిధి :** కాకినాడ నగరంలోని ప్రముఖ విద్యా సంస్థ శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ గురువారం సందడితో నిండిపోయింది. బిగ్ బాస్ సీజన్ 9 విజేత, భారతదేశ సైనికుడు కళ్యాణ్ పడాల తాను చదువుకున్న విద్యా సంస్థను సందర్శించడంతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది. తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, తన ఎదుగుదలలో శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ పాత్రను ఆయన కొనియాడారు.

**ఘన స్వాగతం.. డప్పుల మోత...** బిగ్ బాస్ ట్రోఫీతో విచ్చేసిన కళ్యాణ్ పడాలకు ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్యామ్ సాదరంగా ఆహ్వానం పలికారు. ఇన్‌స్టిట్యూట్ ఆవరణలోకి ప్రవేశించగానే డప్పుల మోతలు, బాణాసంచా పేలుళ్లు, పూల వర్షం మధ్య విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జై కళ్యాణ్ అంటూ విద్యార్థుల నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.

**స్టేజ్‌పై ట్రోఫీతో సందడి...** అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కళ్యాణ్ పడాల తన బిగ్ బాస్ విజేత ట్రోఫీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఈ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిగా నేను నేర్చుకున్న క్రమశిక్షణ, పట్టుదలే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టాయి. బిగ్ బాస్ హౌస్‌లో ఉన్నప్పుడు కూడా నా గత పోరాటం, ఇక్కడ నేర్చుకున్న పాఠాలు నాకు ధైర్యాన్ని ఇచ్చాయి" అని భావోద్వేగంతో వివరించారు. ఈ గెలుపు తనది మాత్రమే కాదని, తనను ఆదరించిన అభిమానులది మరియు తన గురువులది అని పేర్కొన్నారు.

**హోరెత్తిన విద్యార్థుల నృత్యాలు...** తమ ఇన్‌స్టిట్యూట్ మాజీ విద్యార్థి ఇంత పెద్ద విజయాన్ని సాధించడంతో విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. స్టేజ్ ముందు విద్యార్థులు కోలాహలంగా డాన్సులు చేస్తూ, కేరింతలతో తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కళ్యాణ్ కూడా విద్యార్థులతో కలిసి స్టెప్పులేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు.

**డైరెక్టర్ శ్యామ్ హర్షం...** డైరెక్టర్ శ్యామ్ మాట్లాడుతూ.. "మా ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిగా కళ్యాణ్ ఎంతో అంకితభావంతో ఉండేవారు. నేడు జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుని విన్నర్‌గా తిరిగి రావడం మా అందరికీ గర్వకారణం. యువతకు ఆయనొక స్ఫూర్తి" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకులు, సిబ్బంది మరియు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వైటీసీలో 27న ఉద్యోగ మేళా



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్లలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ గురువారం పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీ శనివారం రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో (వైటీసీ) ఏజెన్సీలో చదువుకున్న యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్లలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో వివిధ ప్రైవేట్ కంపెనీలు సంబంధించిన ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు. జాబ్ మేళాకు వచ్చిన యువతీ యువకులు ఇంటర్వ్యూలో ఎంపికైన కాబడిన వారికి నెలకు పదివేల రూపాయల నుండి 20 వేల రూపాయల వరకు జీతం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. జాబు మేళా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రంపచోడవరం యూత్ సేయింగ్ సెంటర్ ఈ నెల 27వ తారీకు శనివారం జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో చదువుకున్న యువతీ యువకులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు.

## సమంగి కుటుంబ సభ్యులకు భజన కళాకారులు పరామర్శ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సామర్లకోట కాశీ విశ్వేశ్వర భజన మండలి సభ్యుడు సమంగి శ్రీను అకాల మరణానికి చింతిస్తూ ఆయన కుటుంబ సభ్యులను. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులు యడవల్లి సూరి చక్రం ఎనుగంటి కృష్ణ సంఘ వ్యవస్థాపకులు ఎలిశెట్టి కామ రాజు సంఘ జాయింట్ సెక్రెటరీ పచ్చిపాల ప్రసాదరావు సంఘ ప్రచారకర్త నీలం శ్రీను సంఘ డైరెక్టర్ కరెడ్ల వెంకటరమణ శ్రీ కాశీ విశ్వేశ్వర భజన సమాజం సభ్యులు సామర్లకోట శీను స్వగృహ నందు కుటుంబ సభ్యులను పలకరించి వారికి సంఘం తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సంఘం తరఫున శీను కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అధ్యక్షులు సంఘ సభ్యులు చేతుల మీదుగా అందించడం జరిగింది. సామర్లకోట శ్రీ కాశీ విశ్వేశ్వర భజన సమాజం సభ్యులు వీరి వెంట పాల్గొన్నారు.

# మంగరాజు సేవలు మరువలేనివి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** సీపీఐ నేత కామ్రేడ్ కందుకూరి మంగరాజు సేవలు మరువలేనివని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో సిపిఐ నాయకులు, మాజీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు వర్ధంతి సందర్భముగా అయన స్థూపానికి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. ముందుగా ఆయన స్థూపం వద్ద సీపీఐ సీనియర్‌నాయకులు వల్లభనేని సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. కుటుంబ సభ్యులు ఆయన కుమారుడు కందుకూరి సుధీర్ చంద్ర, సీపీఐ బృందం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్య లపై పోరాడినా నేత అని, పోలవరం నిర్వాశితుల సమస్యలపై తను చివరివరకు పోరాడినా వ్యక్తి మంగరాజు అని, అయన మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. నిత్యం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి వారికి న్యాయం జరిగే వరకు ప్రజల కోసం నిలబడి వారి పక్షాన పోరాడేవారని, అంతే కాకుండా నిర్వాసిత సమస్యలపై ధర్నాలు చేపట్టి వారికి న్యాయం జరిగేలా పోరాడేవారన్నారు. అటువంటి నాయకులు మన మధ్యలేకపోవడం దురదృష్టకరమని మండల సీపీఐ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, ఎంపీటీసీ కంటే రాజు, మండల కార్యదర్శి ఎలీషాల, నాగరాజు, వల్లభనేని సత్యనారాయణ, వరదా బ్రహ్మం, కందుకూరి సూర్య నారాయణ, ముసునూరి వెంకన్న బాబు, ఏడిద సుబ్బారావు, పూస రాఘవులు, గడ్డం వెంకటేశ్వర్లు, వెంకట రత్నం, సవలం శ్రీకాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన క్రిస్టమస్ సంబరాలు





**– ఊరు వాడ ఘనంగా జరుపుకున్న క్రిస్మస్ పండుగ**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** క్రీస్తు జన్మదినం ప్రపంచ మానవాళికి శుభదినంగా పరిగణించబడుతుందని, క్రీస్తు యొక్క దీనత్వం తగ్గింపు జీవితం ప్రేమ శాంతి సమాధానంతో కూడిన శుద్ధోధ యావత్ మానవాళికి అనుసరణీయమని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి నుండి గురువారం వరకు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలతో పాటు రావులపాలెం వెదిరేశ్వరం గ్రామాల్లో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన క్రిస్మస్ సంబరాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టమస్ పండగ ప్రేమ త్యాగం క్షమా గుణాలకు ప్రతీక అని, క్రీస్తు బోధనలు అనుసరించి నడుచుకోవాలని, శాంతి, కరుణ, ప్రేమ, దయ గుణాలు ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. అలాగే మండలాల్లో అన్ని చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈతకోట గ్రామంలో బైబిల్ మిషన్ పమ్మి అమృతం మాట్లాడుతూ క్రిస్మస్ అనేది త్యాగనిరతిని గూర్చి బోధించే బోధని, ఆదాము అవ్వలకు సృష్టిని నిర్మించి వారు అనుగుణంగా నడుచుకోవాలని కోరిన పిదప వాటిని ధిక్కరించినందున సాక్షాత్తు దేవుడే తనను తాను తగ్గించుకొని క్రీస్తుగా జన్మించాడని, ఆయన జన్మదినం క్రిస్టమస్ అని, యావత్ ప్రపంచ మానవాళి జరుపుకునే ఏకైక పండుగ క్రీస్తును ఆరాధించుట అని, ప్రతి మానవుడు తనను తాను తగ్గించుకొని చెడు వ్యసనాలను వదిలి మంచివైపు ప్రయాణించాలని ఆయన పేర్కొన్నారు.

# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌ను ఘనంగా సత్కరించిన జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ రెండోసారి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, జగ్గంపేట చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా వేద పండితులు మామిళ్ళపల్లి అయ్యప్ప ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ స్వామివారి శేష వస్త్రం కప్పి వేద ఆశీర్వచనం చేసి వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను జ్ఞాపికగా అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన జ్యోతుల నవీన్ కు మరోసారి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన శుభ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆర్యవైశ్యులను గుర్తించి ఎప్పటికప్పుడు మాకు మంచి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. జగ్గంపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పాలకుర్తి సురేష్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కు చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున శుభాకాంక్షలు తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి బంగార్రాజు, బొండా నూకబాబు, కంచర్ల శ్రీనివాస్, వి నాగసత్య, దుర్గపు ప్రకాష్, వి శ్రీరామ్మూర్తి, బి వీరసత్య, బొండాడ జగన్(బంకు జగన్), చిత్రపు బాబు, ముమ్మిడివరపు సురేష్, కొత్త హరికిషన్, పాబోలుస్వామి, మాతంశెట్టి సాయిబాబా ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# పిఠాపురంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పిఠాపురం పట్టణం ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి నందు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో డిసిసిబి చైర్మన్ తుమ్మలని(రామస్వామి) బాబు, జనసేన నాయకులు మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ... క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

క్రీస్తును బోధనలు ఆచరణీయమని, ప్రేమ, శాంతి, కరుణతో కూడిన క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని అందించాయని అన్నారు. ద సేవియర్ చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పేదవారికి మరియు వృద్దులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే వర్మ నినిపిఠాపురం ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వర్మ పాల్గొని నిక్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ అనగా వెలుగులు నింపే క్రీస్తు బోధనలు అని, క్రిస్మస్ అంటే వెలుగు అని, సమస్త మానవాళి జీవితాల్లో వెలుగులు నింపడానికి క్రీస్తు ప్రభువు మానవ రూపం ధరించిన రోజే క్రిస్మస్ అని తెలిపారు. ప్రేమ, క్షమ, కరుణ అనే త్రిగుణ సూత్రాలే ఆయన బోధనల సారాంశమని, క్రీస్తు త్రిగుణ సూత్రాలను అవగతం చేసుకుని ఆచరిస్తే మనుషుల మధ్య, సమాజంలోని వివిధ వర్గాల మధ్యే కాదు, దేశాల మధ్య కూడా సామరస్యం వెల్లివిరుస్తాయని తెలిపారు.

## ఘనంగా జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత కీర్తిశేషులు ముసిరెడ్డి ఆంజనేయులు 10వ వర్ధంతి వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత కీర్తిశేషులు ముసిరెడ్డి ఆంజనేయులు 10వ వర్ధంతి వేడుకలు అభిమానులు, కుటుంబ సభ్యుల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా ముసిరెడ్డి ఆంజనేయులు స్మారక మందిరం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య మాట్లాడుతూ ముసిరెడ్డి ఆంజనేయులు ఉత్తమ రైతుగా జాతీయ అవార్డు అందుకోసమే కాకుండా ఆయన ఆలిండియా రేడియోలో అప్పట్లోనే ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు సూచనలు అందించే విధంగా రేడియో వ్యాఖ్యాతగా వ్యవహరించే వారు అని వారి కుమారులు ముసిరెడ్డి ఆదినారాయణ, ముసిరెడ్డి నాగేశ్వరరావు, శ్రీనివాసు ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ పెట్టి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాట్రావులపల్లి గ్రామంలో ఆయనపై అభిమానంతో పదో వర్ధంతికి ఎంతమంది ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముసిరెడ్డి ఆంజనేయులు కుటుంబ సభ్యులు ఆంజనేయులు భార్య ముసిరెడ్డి నూక రత్నం, కుమార్తె కోప్పిశెట్టి వెంకటలక్ష్మి, మనవలు, మనవరాళ్లు, కాట్రావులపల్లి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం, సేవాగుణం ప్రతి ఒక్కరికి అవసరం

**– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**





**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** మానవత్వం, సేవాగుణం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని, యువత ఆ దిశగా ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల సందర్భంగా హిందూ సమ్మేళనం కార్యక్రమం స్థానిక విఎస్ఎం కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశ సేవ, సామాజిక సమైక్యత, జాతీయ భావజాలం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. హిందూ సమాజం ఐక్యతతో ముందుకు సాగినప్పుడే దేశ అభివృద్ధి వేగవంతమవుతుందని, సమాజ సేవే పరమావధిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ధర్మాన్ని కాపాడితే ఆ ధర్మమే మనల్ని కాపాడుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రామచంద్ర శేఖర్ స్వామీజీ, సలాది నాయుడు, కొవ్వూరి తాతారెడ్డి, సంతోష్ వర్మ, గణేష్ శర్మ, డాక్టర్ సతీష్, లయన్ జీవి రావు, కె. హరిబాబు, కంచుమర్తి బాబురావు, ఆర్ఎస్ఎస్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం





**- కాకినాడ జిల్లాలో డ్రోన్లతో హైటెక్ నిఘా**

**- ఆకతాయిల ఆట కట్టించేందుకు 13 అత్యాధునిక డ్రోన్లను రంగంలోకి దింపిన జిల్లా ఎస్పీ బిందు మాధవ్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు మరియు మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ వినూత్న చర్యలు చేపట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఈవ్ టీజింగ్, మరియు ఆకతాయిల వేధింపులను అరికట్ట డానికి 13 అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా జిల్లా వ్యాప్తంగా నిఘాను కట్టుదిట్టం చేసినట్లు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు.

డ్రోన్ నిఘా కొనసాగే ప్రధాన ప్రాంతాలు:

జిల్లాలోని రద్దీ ప్రాంతాలు, విద్యా సంస్థలు, మరియు సమస్యాత్మక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఈ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు.

**- కాకినాడ సిటీ :** బోట్ క్లబ్ పార్క్, భానుగుడి జంక్షన్, మెయిన్ రోడ్, మసీదు సెంటర్, పల్లం రాజు నగర్, జగన్నాధపురం చర్చ్ ఏరియా. విద్యాసంస్థలు :నారాయణకాలేజ్ ఏరియా, శ్రీ చైతన్య పాఠశాల పరిసరాలు.

**- రవాణా కేంద్రాలు :** అన్నవరం రైల్వే స్టేషన్ రోడ్డు, తుని మరియు అన్నవరం ఆర్టీసీ కాంప్లెక్స్, ఓల్డ్ బస్టాండ్.

**- పారిశ్రామిక & గ్రామీణ ప్రాంతాలు :** పెద్దాపురం ఇండస్ట్రియల్ ఏరియా, సూర్యారావుపేట, తొండంగి, మరియు పెదపూడి పి.ఎస్ పరిధులు.

**- ప్రత్యేక నిఘా:** కోడి పందాలు జరిగే అవకాశం ఉన్న గొర్రెపూడి వంటి ప్రాంతాలపై డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా ఉంటుంది.

ఈ చర్యల వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం : మహిళల భద్రత: మహిళలు, విద్యార్థినులు బయటకు వచ్చినప్పుడు తమకు పోలీసుల రక్షణ ఉందనే ధీమాను కల్పించడం.

**నేర నియంత్రణ :** డ్రోన్ల ద్వారా సేకరించిన దృశ్యాల ఆధారంగా ఆకతాయిలను,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం.

**- డ్రంక్ అండ్ డ్రైవ్ :** బహిరంగంగా మద్యం సేవించే వారిపై మరియు మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై నిఘా పెట్టడం.

"సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్తుల ఆట కట్టించడం మా ప్రధాన లక్ష్యం. డ్రోన్ కెమెరాల నిఘా వల్ల నేరాలు తగ్గుముఖం పట్టడమే కాకుండా, ప్రజల్లో భద్రతా భావం పెరుగుతుంది. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం." - బిందు మాధవ్, జిల్లా ఎస్పీ, కాకినాడ.

## తెదేపా తూగో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొడ్డు రామాంజనేయులు

**పెరవలి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెరవలి గ్రామానికి చెందిన బొడ్డు రామాంజనేయులును నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సుదీర్ఘకాలంగా నిస్వార్థంగా తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తున్న బొడ్డు రామాంజనేయులుకు ఈ పదవి రావడంతో మండల తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బొడ్డు రామాంజనే యులు డిసెంబర్ 25వ తేదీ గురువారం పెరవలిలోని తన స్వగృహంలో మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థచైర్మన్&మాజీ శాసన సభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆశీస్సులతో తనకు ఈ పదవి లభించిందని అన్నారు.

తూర్పుగోదావరి జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొడ్డు రామాంజనేయులు నియమి తులైన సందర్భంగా పెరవల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ కష్టపడి పనిచేసిన వారికి తెదేపా పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు.



## పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగదా?

**- క్వారీ బాధితులు ఆవేదన**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** న్యాయం చేస్తారనుకుంటే పోలీసులే తమ గోడు పట్టించుకోవడం లేదని గిరిజన మహిళా బాధితురాలు బల్లెం గంగా భవానీ కుటుంబ సభ్యులు గురువారం ఆవేదన వ్యక్తంచేసారు. రంపచోడవరం మండలం నరసాపురం, దిరిసినపల్లి గ్రామాల పరిధిలోని నల్లరాయి క్వారీలు వలన తమ ఇళ్ళు పాడైపోతున్నాయని, ఈ విషయంపై న్యాయం కోసం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేసినందుకు, తనపై, తన కుటుంబంపై దౌర్జన్యం చేస్తూ బెదిరింపులు చేస్తూ, గ్రామ వెలివేత చేయడం జరిగిందని, దీనిపై స్థానిక పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగలేదని బల్లెం గంగాభవానీ పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీన తమ గ్రామంలో విచారణకు వచ్చిన రంపచోడవరం పోలీసు అధికారులు తమకు ఎటువంటి న్యాయం చేయకపోగా, తప్పు చేసిన వారికే వత్తాసు పలికారని వారు ఆవేదన వ్యక్తంచేసారు. గత నెల 24వ తేదీన ఇలాగే విచారణ పేరుతో వచ్చిన మైనింగ్ ఏడి పాడేరు వారు, రంపచోడవరం తాసిల్దార్ గ్రామస్తులను రెచ్చగొట్టి తమపై దాడులు చేయించారని, అదేవిధంగా విచారణకు వచ్చిన పోలీసులు తమకు ఎటువంటి న్యాయం చేయకపోగా గ్రామస్తులకు సలహాలు ఇస్తూ తమపై దౌర్జన్యానికి పంపారని ఆమె ఆవేదన వ్యక్తంచేసారు. ఒకపక్క తమపై దాడులు చేస్తూ, బెదిరింపులు గురిచేస్తూ మేమంతా కలిసి ఉన్నామంటూ వీడియోలు చేసి గ్రూప్ లో పెడుతున్నారని, ఇందులో ఎటువంటి నిజం లేదని, గ్రామస్తులు ఇంకా తమ కుటుంబాన్ని వేధిస్తూనే ఉన్నారని ఆమె తెలియజేశారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా విచారణ పేరుతో ఆఫీసులు, పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పిస్తున్నారు తప్ప న్యాయం చేయడం లేదన్నారు. ఐటీడీఏ పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కరించకుండానే పరిష్కరించినట్లు తప్పుడు నివేదికలు ఇస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ డీజిపి చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు. గ్రామ వెలివేతపై కేసు నమోదు చేయాలని, కేసు పక్కదోవ పట్టిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర డీజిపి, హోమ్ మినిస్టర్ కార్యాలయానికి, జిల్లా ఎస్పీకి, ముఖ్యమంత్రి కార్యాలయానికి మెయిల్ ద్వారా పిర్యాదు పంపినట్లు ఆమె తెలియజేశారు.

## ప్రభు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

**- పాస్టర్ జలకం భీమయ్య**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ప్రభు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి అని బెరయా బాప్టిక్ మందిరం వ్యవస్థకలు పాస్టర్ జలకం భీమయ్య అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం విస్సాపురం గ్రామంలో బెరయా బాప్టిక్ మందిరంలో బెరయా బాప్టిక్ మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ జలకం భీమయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ఉదయం నుంచే ప్రార్థన ప్రాంగణంలో పాల్గొన్నారు. విద్యుత్ కాంతులతో చర్చి ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన పులువురిని ఆకర్షించింది. యేసు ప్రభువును కొలుస్తూ దైవ భక్తి గీతాలు, కీర్తనలు ఆలపించారు. అనంతరం కేక్ కట్ చేసి భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బెరయా బాప్టిక్ మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ జలకం భీమయ్య మాట్లాడుతూ ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తెలిపారు. క్రిస్మస్ అంటే ఏసుప్రభును ఆరాధించే రోజు అని, ప్రభు చూపిన మార్గం మనమందరికి ఆచరణీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బెరయా బాప్టిక్ మందిరం సంఘ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి10వ నెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు

**- 27, 28 తేదీలలో నిర్వహణ**




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** దండు ఆకాశ్ సాయి వర్మ మెమొరబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేపు ఎల్లుండి ఇంటర్ డిస్ట్రిక్ట్ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను మండల పరిధిలోని వ్యతిరేసరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆట స్థలంలో 27, 28 తేదీలలో మెన్ అండ్ ఉమెన్ విభాగంలో 10వ నెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అన్ని టీంలు పాల్గొంటారని, రెండు రోజులు పాటు జరిగే ఆసక్తికర పోటీలను భారీ ఎత్తున నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ పోటీలు దిగువంత నిర్మల్ క్రీడాకారుడు దండు ఆకాష్ సాయి వర్మ పేరుతో ట్రోఫి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి మాదూర్, నియోజవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు, మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.కృష్ణారెడ్డి, కార్యదర్శి పి.శ్రీనివాసరావు, తూర్పుగోదావరి జిల్లా ప్రెసిడెంట్ కె.అశోక్ రెడ్డి, ఇతర పెద్దలు పాల్గొంటారని వారు తెలిపారు.

## హరిహర సదన్ రూమ్‌కి రూ.5,00,000లు విరాళం



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం సత్యగిరి కొండపైగల హరిహర సదన్ రూమ్ నెంబర్ 318 కి తెలంగాణ హైదరాబాద్ వాస్తవ్యులు చెందిన కడారు వినోద్ రెడ్డి రూ. 5,00,000లు విరాళమును దేవస్థానం అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు దాతలను అభినందించారు.